తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం 15 ఆగష్టు 2025 | పేజీలు : 8


## ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం..

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




వార్తా మెయిన్ పేజీలో

## బొప్పారం గ్రామంలో గుడుంబా బంద్



**ఆత్మకూరు (ఎస్ ) (జనంసాక్షి):** మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన యువకులు గురువారం గ్రామములో కలియతిరిగి గుడుంబా అమ్ముతున్న వారిని గుర్తించి గుడుంబా అమ్మకూడదు అని హెచ్చరించారు. వివిధ గ్రామాల నుండి మరియు తండాలలో తయారీ చేసిన వారి వద్ద గుడుంబా ని తెచ్చి అమ్మడం వలన కూలి నాలీ చేసుకొని బ్రతికే గ్రామస్తులు గుడుంబాకు బానిసలై బాగా తాగి వచ్చి ఇంట్లో గొడవలు పెట్టుకోవడం జరుగుతుంది. బాగా తాగి అన్నం తినకుండా ఉండడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని హాస్పిటల్ పాల్ కావడం జరుగుతుందని 'గుడుంబా వద్దురా ఆరోగ్యమే ముద్దు రా' అనే నినాదం తో గ్రామ యువత అందరూ కలిసి సారా అమ్మే వారింటికి వెళ్లి సార అమ్మకూడదని అమ్మినచో మేము స్వయంగా ఎక్సైజ్ శాఖ ఆప్కార్ గారికి పట్టియడం జరుగుతుందని కావున మీరు ఏ ఒక్కరు కూడా గుడుంబా అమ్మకూడదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొజ్జ సతీష్, నరేష్,ఎర్ర మహేష్, ఇందూరి మధు, కుమారస్వామి, మధు, ఎర్ర సాగర్,సంతు, సాయి, సృజన, మధు, వేణు, శివ, మహేష్ తదిరులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో వర్షం కారణంగా బ్రేక్ డౌన్ అయిన 11కేవీ బీబీగూడెం ఫీడర్ ను చెరువులో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ స్తంభం మీద పాడైన డిస్క్ ఇన్సులేటర్ ను మార్చి సరఫరా పునరుద్ధరణ చేసిన టీజీఎస్పీడీసీఎల్ లైన్ మెన్ రమేష్ , జూనియర్ లైన్ మెన్ మధుసూదన్



విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మార్గమధ్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని రాజుగారి తోటలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, నాయకులు

## రక్తదానం మహాదానం

### అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**అశ్వారావుపేట ఆగస్టు 14, (జనంసాక్షి):** మనిషి ప్రాణాలను కాపాడే గొప్ప సేవ రక్తదానం అనే భావంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణలి ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు ఈ శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు రక్తం దానం చేసి రక్తదానం మహాదానం అని నిరూపించారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రి

మిగతా 2లో




## మధిరలో ఆర్యవైశ్య అపరకర్మల భవనం నిర్మించాలని వినతి



మధిర, ఆగస్టు 14 జనంసాక్షి : మధిర మండలంలోని ఎంతోమంది పేద ఆర్యవైశ్యులు గుమస్తాలుగాను, చిన్న హెూటల్స్ నడుపుకుంటూ, రిక్షావారు గాను, దినసరి కూలీలు గాను జీవనం సాగిస్తూ సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ వారి కుటుంబాలలో ఎవరైనా చనిపోయినట్లయితే అద్దె ఇంటి యజమానులు పార్థివదేహాన్ని తమ ఇంటికి తీసుకురానివ్వని కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి పేదవారి కోసం ప్రభుత్వ పరంగా ఆర్యవైశ్య అపర కర్మల సత్రం ఏర్పాటు చేసినట్లయితే చాలామంది పేదవారికి సహాయం చేసినట్లు అవుతుందని సదరు విషయాన్ని కూలంకషంగా ఆలోచించి అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేసి ఇస్తున్నట్లుగానే ఆర్యవైశ్యులకు కూడా అపరకర్మల సత్రం నిర్మాణం కోసం మధిర మున్సిపాలిటీ పరంగా స్థలం కేటాయించి సదరు స్థలంలో ప్రభుత్వ పరంగా భవన నిర్మాణం చేయించి ఇవ్వవలసిందిగా భట్టి విక్రమార్కని కోరడం జరిగింది. దీనిపై భట్టి వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ ను స్థలం కేటాయింపు చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, పట్టణ సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల వెంకట రమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మాజీ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుంచం కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి చెడె రామకోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వంగవేటి రాజశేఖర్, కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు, బవిరిశెట్టి సాంబశివరావు, యర్రా లక్ష్మణరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్‌లో సాంకేతిక సమస్యలతోనే
# తాగునీటి సరఫరాకు అంతరాయం

### మాల్యాద్రి సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలో గల గుమ్మడవెల్లి గ్రామంలో గత రెండు వారాలుగా మిషన్ భగీరథ నీళ్లు అబ్బనోనిగూడెం, కోదండపురం గ్రామాల వద్ద 50 ఎంఎల్టి వాటర్ పంప్స్ దగ్గర పైప్?లైన్?లో సాంకేతిక సమస్య తలెత్తడం వల్ల గుమ్మడవెల్లి గ్రామంలో నీటి సరఫరా నిలిచినట్లు మిషన్ భగీరథ ఏఈ మల్యాద్రి తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పైపులు దెబ్బతిన్న చోట మరమ్మత్తులు చేయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ గుమ్మడవల్లి హాబిటేషన్‌లో 60 కెఎల్ సామర్థ్యమున్న ఒక ఒహెచ్ఎస్ఆర్ 30 కెఎల్ సామర్థ్యమున్న మరో ఒహెచ్ఎస్ఆర్ ఉన్నాయి. తోలమడుగు కాలనీకి ఈ రెండు ఒహెచ్ఎస్ఆర్ ల నుండి విభజితంగా నీటి సరఫరా జరుగుతోందన్నారు. గుమ్మడవల్లి హాబిటేషన్‌కు బల్క్ వాటర్ సరఫరా ఆగస్టు ఒకటో తేది నుండి అబ్బనోనిగూడెంలో గ్రిడ్ పైప్‌లైన్ లీకేజ్ కారణంగా నిలిపివేయ బడిందన్నారు. ఈ లీకేజీని ఆగస్టు 5న సరిచేశారన్నారు. ఈ మధ్యలో గుమ్మడవల్లి హాబిటేషన్‌కు మిషన్ భగీరథ నుండి అసంపూర్తిగా బల్క్ వాటర్ సరఫరా జరిగిందని అయితే ఆగస్టు 7 నుండి ఆగస్టు 8 వరకు ఒకరోజు కోదండపురం డబ్ల్యూటిపి ట్రాన్స్‌ఫార్మర్ సమస్య కారణంగా సరఫరా అంతరాయం కలిగిందని ఆగస్టు 11, 13 తేదీలలో కూడా విద్యుత్ సమస్యల కారణంగా సరఫరా నిలిచిపోయిందన్నారు. 30 కెఎల్ ఒహెచ్ఎస్ఆర్ నుండి సరఫరా పొందుతున్న తోలమడుగు ప్రాంతంలో కొద్దిగా అక్రమ కనెక్షన్ల కారణంగా తక్కువ నీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. 60 కెఎల్ ఒహెచ్ఎస్ఆర్ నుండి సరఫరా పొందుతున్న తోలమడుగు ప్రాంతానికి ఆ ఒహెచ్ఎస్ఆర్ బల్క్ సప్లై అందకపోవడంతో నీటి సరఫరా బోరు నీళ్ల ద్వారా చేయబడుతుందన్నారు. 60 కెఎల్ ఒహెచ్ఎస్ఆర్ నిరంతర బల్క్ సప్లై అందించడానికి మిషన్ భగీరథ గ్రిడ్ టీమ్‌తో నిరంతరం అనుసంధానం కొనసాగించాలని అయితే వివిధ కారణాల వలన సరఫరా అనియమితంగా ఉండటం వల్ల సెకండరీ గ్రిడ్ లైన్ నుండి 10 కెఎల్ జిఎల్ఎస్ఆర్ కు కనెక్షన్ తీసుకొని 60 కెఎల్ ఒహెచ్ఎస్ఆర్ బోరు నీటి కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో తోలమడుగు ప్రాంత ప్రజలు ట్యాపుల ద్వారా బోరు నీరు కొన్ని ఇళ్లకు పాక్షికంగా మిషన్ భగీరథ నీరు పొందగా, మరికొందరు మిషన్ భగీరథ నీరు 10 కెఎల్ జిఎల్ఎస్ఆర్ నుండి అందించబడిందని ప్రస్తుతం ప్రజలు తమ ఇళ్ల వద్ద ట్యాపుల ద్వారా మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో 10 కెఎల్ జిఎల్ఎస్ఆర్ కనెక్షన్ తొలగించబడిందని ఇప్పుడు మిషన్ భగీరథ గ్రిడ్ టీమ్‌తో సమన్వయం కొనసాగిస్తూ రెండు ఫిల్లింగ్స్ ద్వారా రెండు ఒహెచ్ఎస్ఆర్ లకు క్రమంగా బల్క్ సప్లై అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను పునర్వ్యవస్థీకరించి తోలమడుగు కాలనీలోని అన్ని ఇళ్లకు నీటి సరఫరా నిరంతరంగా జరుగేలా చేస్తామన్నారు. ఒకటి రెండు రోజుల్లో గుమ్మడవెల్లి గ్రామంలో పూర్తి సామర్థ్యంతో నీళ్ల సరఫరా జరుగుతుందని ప్రజలు ఎవరు అధైర్య చెందొద్దని అన్నారు.

# రక్తదానం మహాదానం..

### అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రక్తనిధిలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో పేదలు ప్రమాదంలో గాయపడిన వారు ప్రసవ సమయంలో అవసరం ఉన్న తల్లులకు ఉచితంగా అందించనున్నట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు ప్రతి ఆరోగ్యవంతుడూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేస్తే ఎవరూ రక్తం కోసం ఇబ్బందులు పడరని చెప్పారు అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ క్రమంలోనే ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్‌రే యూనిట్‌ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బోనమెత్తిన తోపుచర్ల , ఇస్కబావిగూడెం గ్రామ ప్రజలు

### ముత్యాలమ్మకు బోనాలు సమర్పించిమొక్కులు తీర్చుకున్న మహిళలు

**వేములపల్లి, ఆగస్టు 14 ( జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్ర దాయాలకు ప్రతీకగా భావించి కుల మతా లకు అతీతంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల పండుగను గురువారం మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల, ఇస్క బావిగూడెం, గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకొని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అందంగా అలంకరించిన బోనాలను ముత్యాలమ్మ తల్లికి సమర్పించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి వన భోజనాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. తోపుచర్ల గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకలలో తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి , బైరెడ్డి సైదిరెడ్డి, వల్లపు వీరన్న, కేసాని సతీష్ గౌడ్, తో పాటు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయంలో డిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై పేరున ప్రత్యేక పూజలు

**చింతకాని, ఆగస్టు 14(జనం సాక్షి)** చింతకాని మండల పరిధిలో వందనం గ్రామంలో ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయం లో మాజీ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మాజీ సర్పంచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ వందనం గ్రామానికి మల్లు భట్టి విక్రమార్క మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు నుండి వందనం గ్రామంపై ప్రత్యేక సోరవ తో దృష్టి సారించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ గ్రామంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా గ్రామంలో ఉన్న రైతులకు కావలసిన సాగునీటి వనరులను సమకూర్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందించి చింతకాని మండలంలో కోడుమూరు, వందనం, రాఘవాపురం, లచ్చగూడెం, బస్వాపురం, పుట్టకోట, గ్రామాల రైతులకు దేవుడైన నిలిచాడు అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలన్నారు. ఇప్పటివరకు ప్రతిసారి మా గ్రామానికి ఎంతో సహాయపడ్డారని వారు తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా ఎన్నికై నేటి వరకు కూడా మా గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న మల్లు బట్టి విక్రమార్క



కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ వారు ఇలాంటి పదవులు మరెన్నో అనుభవిస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు





"హర్ ఘర్ తిరంగా" లో భాగంగా ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసిన హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్, జనంసాక్షి

# జాతీయ ఐక్యతకు ప్రతీక త్రివర్ణ పతాకం

**దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**స్వదేశీ వస్తువులనే వాడాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి**

**సూర్యాపేటలో ఘనంగా తిరంగ ర్యాలీ**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తిరంగ పతాకం కేవలం ఒక జెండా కాదని,అది మన స్వాతంత్ర్యం, గౌరవం, త్యాగం, జాతీయ ఐక్యతకు ప్రతీక అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు ఆదేశానుసారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేటలోని ఎల్ఐసి ఆఫీస్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ఘనంగా సాగిన తిరంగ ర్యాలీలో దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, మనం కూడా దేశాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. యువతలో దేశభక్తి, సేవాస్ఫూర్తి నింపడం భవిష్యత్ భారత నిర్మాణానికి ముఖ్యమైన దశ అని అన్నారు. దేశాన్ని బలపరచే ప్రతి కార్యక్రమంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. విదేశీ వస్తువులు వద్దు అని, స్వదేశీ వస్తువులు మాత్రమే వాడాలన్నారు. స్థానికంగా తయారైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. త్రివర్ణ పతాకంను తమ ఇళ్లపై ఎగురవేయటం ద్వారా ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందుతుందన్నారు. కాలేజీలు, పాఠశాలల ముందు జాతీయ జెండాను ఎగురవేస్తే అదే రోజు సాయంత్రం 6 గంటల తర్వాత పతాక వితరణ చేయాలని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రముఖులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఆర్ఎస్ఎస్, హీహెచ్పీ, హిందూ సంఘాలు, పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు, సభ్యులు, వివిధ స్థాయిల పదాధికారులు, ప్రభారీలు, కౌన్సిల్ మెంబర్స్, వివిధ మోర్చాల రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ సి ఫలితాలకు రిటైర్డ్ ఉద్యోగుల ప్రోత్సాహకం

**మోత్కూర్ ఆగస్టు 14 (జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎస్ ఎస్ సి విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు మోత్కూర్ యూనిట్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రకటించింది. గురువారం మీడియాకు వెల్లడించిన ప్రకటనలో యూనిట్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన విద్యార్థులలో ప్రథమ స్థానం పొందిన వారికి ,రూ. 2000 వేలు ద్వితీయ స్థానం, రూ.1500 వేలు తృతీయ స్థానం 1000 వేలు రూపాయల చొప్పున నాలుగు మండలాల్లోని గత పదవ తరగతిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నగదు ప్రోత్సాహాలు అందివ్వడానికి నిర్ణయించడం జరిగినది.

# నేడు జెండా ఆవిష్కరణ

**చందంపేట ఆగస్టు 14 (జనంసాక్షి)**



చందంపేట మండల కేంద్రంలో ఉదయం 8:30 నిమిషాలకు 79వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని చందంపేట మండల బి ఆర్ఎస్ పార్టీ మండల గౌరవ మాజీ ప్రజాప్రతినిధులు మాజి జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శిలు మరియు బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కార్యదర్శిలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని. జర్పుల లోక్య నాయక్ తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చందంపేట మండల బిఆర్ఎస్ నాయకులు ఒక ప్రకటన పేర్కొన్నారు.

# ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలు దోహదం

## సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్

**కోదాడ, ఆగస్టు 14 (జనంసాక్షి):**
ఒత్తిడి నుంచి బయటపడేందుకు,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ క్రీడా పోటీలను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం,స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయ వాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, సెక్రటరీ రామకృష్ణ, గేమ్స్ సెక్రటరీ రమేష్ బాబు, న్యాయవాదులు గట్ల. నరసింహారావు, శరత్ బాబు, కోదండ పాణి, రహీం, చలం, సీతారామరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.



# పల్లగుట్ట ప్రభుత్వ భూములను రక్షించండి



**చందంపేట ఆగస్టు 14(జనంసాక్షి)**
పల్లగట్టు ప్రభుత్వ భూముల కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు రమావత్ మోహన్ కృష్ణ డిమాండ్ చందంపేట మండలంలోని అచ్చంపేట పట్టి గ్రామ సమీపంలో ఉన్న పల్లగుట్ట ప్రాంత భూమి మొత్తం 870 ఎకరాల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నాయని అధికారిక రికార్డులు చెబుతున్నాయి.అందులో సుమారు 200 ఎకరాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం కబ్జా చేసి, పచ్చని చెట్లను నరికి వేసి, భూములను అనధికారికంగా, బదలాయింపు లకు సిద్ధం చేస్తున్నారు.మిగిలిన 470 ఎకరా లను ప్రైవేట్ ల్యాండ్స్‌గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయిఅని వారు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. చెట్లను నరికి వేయడం, ప్రకృతిని నాశనం చేయడం, ప్రభుత్వ ఆస్తిని అక్రమంగా స్వాధీనం చేసుకోవడంలో అధికారులు కొంత మంది నాయకులకు సహకరిస్తున్నారనీ వారు పేర్కొన్నారు.కానీ సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు మౌనంగా ఉండటం అనుమానాస్పదం. ఉంది ప్రభుత్వం మౌనం ఎందుకు?ఇంత పెద్ద స్థాయి అక్రమ భూకబ్జా జరుగుతుంటే రెవెన్యూ శాఖ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?ఫారెస్ట్ శాఖ ఎందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు?భూసర్వే రికార్డులు ఎందుకు బహిర్గతం చేయడం లేదు?ఈ మౌనం వెనుక ఎవరి ఒత్తిడి ఉంది? ప్రజలకు సమాధానం చెప్పాలి..

**బీఆర్ఎస్ పార్టీ తరపున మా డిమాండ్లు**
1.ఎన్ఫోర్స్‌మెంట్, రెవెన్యూ, ఫారెస్ట్, పోలీస్ శాఖలతో కూడిన సంయుక్త ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.2.గత 10 సంవత్స రాలుగా భూ బదలాయింపు రికార్డులు బహిర్గతం చేయాలి.3. అక్రమ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తేవాలి.4. చెట్లను నరికి వేసిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టం కింద తక్షణ చర్యలు తీసుకోవాలిబీ లేకపోతే న్యాయ వ్యవస్థ ఆశ్రయిస్తాము.5. నిర్లక్ష్యం చేసిన అధికారులపై సస్పెన్షన్ మరియు డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకోవాలి.అని వారు ఒక ప్రకటన విడుదల చేశారు.



# ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్కను నాటాలి

**హుజూర్ నగర్, ఆగస్టు 14 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్కను నాటి వాటిని సంరక్షించాలని 14వ వార్డు ఇన్చార్జి కోలపూడి యోహాన్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో 14 వ వార్డులో ఇంటికో మొక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి కోలపూడి యోహాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్కను నాటాలని, చెట్లు పెంచడం ద్వారా పక్షులు, జంతువులు ప్రకృతిని ముందు తరాలకు కాపాడే వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ చంద్రకళ, ఆర్పి ఇందిరాల నల్లిని, నమోదు లక్ష్మాచారి, బండి నాగేశ్వరరావు, కోల్లపూడి సాగర్, కోటేశ్వరరావు, గొర్రె నరసింహారావు, లిక్కి రామకృష్ణ, నరసింహారావు, మహిళలు, అంజమ్మ, అమృత, భద్రమ్మ, వెంకమ్మ, సుజాత, పెద్ద బుజ్జి, రోషమ్మ, మనమ్మ, సంధ్య, సరోజనమ్మ, సైదమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 14. ( జనంసాక్షి):**
ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ముగ్గురు లబ్ధిదారు లకు నారాయణపురం మండల సిపిఐ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత ఉప శమనం పొందవచ్చని అదేవిధంగా రాజకీయాలకతీతంగా ఎవరైనా తమ వద్దకి వచ్చి ఏ పనులైన చేయించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, కే శ్రీనివాస్ , తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, గొల్లూరి సత్యనారాయణ, కొప్పు సుధాకర్, పాక జంగయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలి

## సహకరించిన దాతలకు ధన్యవాదాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
పేద ఆర్యవైశ్యులకు ఆపద వస్తే అండగా నిలవాలని శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు.జిల్లా కేంద్రానికి చెందిన పేదింటి సరస్వతి పుత్రుడు కొణతం సాయి కార్తికేయ ప్రతిభ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.సాయి కార్తికేయ తండ్రి అనారోగ్యంతో మరణించడంతో తల్లి రోజు వారి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ సాయి కార్తికేయను చదివిస్తున్నారు.ఇటీవల కార్తికేయ అమ్మమ్మ కూడా అనారోగ్యంతో మరణించడంతో ఆర్యవైశ్యుల సహకారంతో దహన సంస్కారాలు సైతం నిర్వహించారు.వచ్చిన ఆర్థిక సహాయంతో దహన సంస్కారాలను నిర్వహించగా, మిగిలిన ఆర్థిక సహాయం 20 వేల రూపాయలను సాయి కార్తికేయకు కాలేజీ ఫీజుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్



మీడియాలో సమాచారం తెలుపగా ఎంతో మంది దాతలు స్పందించి ముందుకు రావడం హర్షనీయమని అన్నారు.ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలకు ఏ ఆపద వచ్చిన అండగా నిలిచి, సహాయ సహకారాలు అందించాలని కోరారు.అండగా నిలిచిన దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురం నాగరాజు,సాయి కార్తికేయ ఉన్నారు.

# గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**టేకులపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో గురువారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులతో కలిసి జరిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా, తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణాష్టమి ఆగస్టు 16వ తేదీ శనివారం నాడు వచ్చింది. శనివారం హాలిడే ఉన్నందున ముందస్తుగా పాఠశాలలో వేడుకలు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణుడి గురించి.. కృష్ణాష్టమి విశిష్టత గురించి వివరించారు. కన్నయ్య జన్మ రహస్యం..భాగవతం ప్రకారం.. పరమ రాక్షసుడైన కంసుడి చెల్లెలు దేవకి. తనకి ఆమె అంటే ఎంతో ప్రేమ. తనకు వసుదేవుడితో వివాహం జరిపించి అత్తారింటికి పంపే సమయంలో ఆకాశవాణి తన చెల్లెలి కడుపులో ఎనిమిదో సంతానంగా పుట్టే కుమారుడు కంసుడిని అంతమొందిస్తాడని చెబుతుంది. దీంతో ఆగ్రహానికి గురైన కంసుడు తన చెల్లెలు దేవకి, బావ వసుదేవు లను కర్మాగారంలో బంధిస్తాడు. వారికి పుట్టిన బిడ్డలను పురిట్లోనే చంపేస్తుంటాడు.విష్ణుమూర్తి ప్రత్యక్షమై..అదే సమయంలో ఆ చిన్నారి శ్రీ విష్ణుమూర్తిగా ప్రత్యక్షమై ఏం చేయాలో వివరిస్తాడు. వెంటనే వసుదేవుని సంకెళ్లు తెగిపోతాయి. కారాగారం తలుపులు తెరచుకుంటాయి. సైనికులు సొమ్మ సిల్లి పడిపోతారు. ఆ బాల కృష్ణుడిని వసుదేవుడు బుట్టలో నిద్రపుచ్చి రేపల్లెకు బయలుదేరుతాడు. అప్పుడు దారిలో కుండపోతగా వర్షం కురుస్తుంది. కన్నయ్యపై వర్షపు చినుకులు పడకుండా ఆదిశేషుడు పడగలా మారి గొడుగు పడతాడు. ఆ తర్వాత వసుదేవుడు యమునా నది దాటుకుంటూ వెళ్లి రేపల్లె చేరుకుంటాడు. అక్కడ యాదవ రాజైన నందుని భార్య యశోద ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది గమనించిన వసుదేవుడు కన్నయ్యను యశోద పక్కన పడుకోబెట్టి.. ఆడపిల్లను తన చేతుల్లోకి తీసుకుని అక్కడి నుంచి తిరిగి కారాగారానికి తీసుకెళ్తాడు. అప్పుడు తన సంకెళ్లు వాటికవే పడతాయి. భటులు మేల్కొంటారు. పసిబిడ్డ ఏడుపులు విని కంసుని సమాచారం చేరవేస్తారు.గోకులాష్టమి..ఆకాశవాణి చెప్పిన ప్రకారం మగ బిడ్డ పుట్టాలి. ఆడపిల్ల పుట్టిందని, తన వల్ల కంసుడికి ఎలాంటి ప్రమాదం ఉండదని దేవకి ఎంత బతిమాలినా కంసుడు పట్టించుకోకుండా చంపడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడే ఆ పాప యోగ మాయగా మారి.. కంసుడికి దొరక్కుండా పైకి ఎగసి "నిన్ను చంపేవాడు పుట్టాడు.. రేపల్లెలో పెరుగుతున్నాడు" అని చెప్పి మాయమవుతుంది. మరోవైపు రేపల్లెలో నందుడి ఇంట మగ బిడ్డ జన్మించడంతో రేపల్లెలో పెద్ద ఉత్సవం జరిపిస్తారు. అదే గోకులాష్టమిగా ప్రసిద్ధికెక్కింది. శ్రీ కృష్ణాష్టమి విశిష్టతను, ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి , కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్, ఉపాధ్యాయులు గంగా,సుధాకర్,భవాని,సునీత, లలిత, సరస్వతి, రేణుక, రజిత, కావ్య విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## 42వ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 42వ డివిజన్ నిజాంపేట లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారం తో డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన లబ్ధిదారుల ఇండ్ల లకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇందిరమ్మ ఇల్లు అని, ప్రతి పేదవానికి స్వగృహం నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ హనిష, డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



## లింకు రోడ్డు పనులు ప్రారంభించాలి : సీపీఎం

**ఖమ్మం రూరల్,ఆగస్టు 14 (జనం సాక్షి) :** మండలంలోని ఎం.వెంకటాయపాలెం నుంచి గోళ్ళపాడు వెళ్లే రహదారి లింకు పనులను తక్షణమే ప్రారంభించాలని సీపీఎం జిల్లా నాయకులు నండ్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎం వెంకటాయపాలెం నుంచి గోళ్ళపాడు వెళ్లే లింకు రోడ్డుకు గత ఎనిమిది నెలల క్రితం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారని కానీ ఇప్పటివరకు రహదారి పనులు ప్రారంభించలేదన్నారు.ఈ లింకు రహదారి పూర్తయితే ఖమ్మం జిల్లాలో జరిగే అతిపెద్ద జాతరైన కూడలి,మహబూబాద్ జిల్లాలో పేరుగాంచిన కొరివీరభద్ర స్వామి జాతరకు మార్గం సులభతరమవుతుందన్నారు. ప్రజలకు ఈ రహదారిని అందుబాటులోకి తీసుకవచ్చి ప్రయాణ మార్గాన్ని తగ్గించాలన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసిన రోడ్డు 8 నెలలైనా కనీసం పనులు ప్రారంభించకపోతే ఇంకా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రసాద్ ప్రశ్నించారు. పొంగులేటి చొరవచేసి లింకు రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖా కార్యదర్శులు జక్కంపూడి నాగేశ్వరరావు,ఏపూరి వరకుమార్,మండల నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు,పాపిట్ల సత్యనారాయణ,వడ్లమూడి మల్లయ్య,పోగు రామనాథం,గుర్రం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ లో సల్లకుండ ఎత్తే కార్యక్రమం ప్రారంభం

### ✧ముత్యాలమ్మ జాతర పనులకు శ్రీకారం

**హుజూర్ నగర్, ఆగస్టు 14 (జనంసాక్షి):** పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఈనెల 17(ఆదివారం), 18(సోమవారం) తేదీల్లో జరపాలని సోమవారం ముత్యాలమ్మ జాతర కమిటీ నిర్ణయించిన విషయం తెలిసిందే. గురువారం పట్టణంలో సల్లకుండ ఎత్తే కార్యక్రమం ద్వారా ముత్యాలమ్మ జాతర పనులను శ్రీకారం చుట్టారు. స్థానిక రామాలయం వద్ద ఉన్న బొడ్రాయి వద్ద జాతర కమిటీ నిర్వాహకులు కొబ్బరికాయలు కొట్టి సల్లకుండ పనులు ప్రారంభించారు. గురు, శుక్ర శని వారాలలో 3రోజులపాటు హుజూర్ నగర్ పట్టణములోని ప్రతి ఇంటికి వెళ్లి అమ్మవార్లకు బోనాలు, కానుకలు స్వీకరిస్తారు. 17న ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లికి, 18న సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లికి, 21న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారికి ఉత్సవాలు జరగనున్నాయి. పట్టణ ప్రజలందరూ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పంచాయతీ అధికారిగా ఎన్నికైన ఎంపీఓ వెంకటేశ్వరరావు..



**పినపాక, ఆగస్టు 14 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీగా విధులు నిర్వహిస్తున్న కంటిపూడి వెంకటేశ్వరరావు సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బర్లిఫిట్, ప్రగతి మైదాన్ నందు జరగనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకోవటం చాలా సంతోషాన్ని కలిగించడమే కాకుండా ఉద్యోగ బాధ్యతల పట్ల మరింత అంకితభావంతో పనిచేయడానికి దోహదపడుతుందని, అవార్డు అందుకోవడంలో పినపాక మండల ప్రజల సహకారం వారి తోడ్పాటు మరువలేనిదని.... ఉన్నత అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, 23 గ్రామ పంచాయతీల సెక్రటరీలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

## దండికి రేషన్ డీలర్ల సంఘం సభ్యుల సన్మానం

**ఖమ్మం రూరల్, ఆగస్టు 14:(జనం సాక్షి)** సిపిఐ జిల్లా నూతన కార్యదర్శి దండి సురేష్ ను ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం రేషన్ డీలర్ల సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎదులాపురం లోని ఆయన నివాసంలో గురువారం కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ షాప్ డీలర్ల అధ్యక్షుడు బానోతు వెంకన్న, మండల రేషన్ షాప్ డీలర్ల అధ్యక్షుడు తిప్పిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కవిత, జిల్లా కోశాధికారి ఎస్కే జానీమియా, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు కందుకూరి వెంకటనారాయణ, శ్రీనివాస్, గొడ్డు గొర్ల శ్రీను ,రాఘవరావు తదితరులు పాల్గొన్నారు






హుజూర్ నగర్ లో పలు మున్సిపల్ వార్డుల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

హుజూర్ నగర్, జనంసాక్షి

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కొండమల్లేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణంలో రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల, సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల, గౌతమి ఎస్బిఆర్ పాఠశాల, సాయి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, నాగార్జున గ్రామర్ హైస్కూల్ తదితర పాఠశాలలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు రాధాకృష్ణ వేషధారణలతో నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మ రహస్యాన్ని గోవర్ధనగిరి ఎత్తిన విధానాన్ని చిన్నతనంలో చిన్ని కృష్ణుని అల్లరి చేష్టలను వెన్నె దొంగిలించిన విధానాన్ని నవరత్నాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ వేడుకను ఉట్లు కొట్టే కార్యక్రమంతో ముగించడం జరిగింది. ఆయా పాఠశాలలో చిన్నారులు విద్యార్థినీ విద్యార్థులు రాధాకృష్ణ వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ రెడ్డి, ఫర్హీన్ సుల్తానా, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాణి జాజిరెడ్డి, సైదులు, వెంకన్న, వెంకటేష్, బాలయ్య, యశ్వంత్, సుష్మ, శ్రీలత, శైలజ, నాగమణి, కళ్యాణి, విజయలక్ష్మి, నికిత,కీర్తి చందన, ధనమ్మ, ధనలక్ష్మి, సరిత, ఎఫ్సిబా, అనంతలక్ష్మి, ఉమా మహేశ్వరి, సువర్ణ,మాధవి, సుజాత, శోభారాణి, శోభారాణి, సరస్వతి, స్వాతి, లలిత, కావ్య, సంధ్య,డాన్స్ మాస్టర్ చిన్న, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు

**ఘనంగా ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు**

**పాఠశాలల్లో ఉట్టికొట్టే కార్యక్రమాలు**

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**



**దేవరకొండ, ఆగష్టు 14 (జనంసాక్షి)** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు దేవరకొండ పట్టణం లోని సెయింట్ మేరీస్ హై స్కూలలో ఘనంగా గురువారం జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. పాఠశాలకు చెందిన కొందరు విద్యార్థినీవిద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. మంచి వేషధారణలతో అలరించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ బల్ల నక్షత్రం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రేఖ,నవీన్,జబ్బార్, రజాక్, కొండల్, రంజాన్, లింగేష్, చందర్, దాన్ రాజన్,సిరాజ్, రమణ, నుస్రత్, సునంద, స్వాతి, లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పీఎం నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు ఆధ్వర్యంలో హైదరాబాదులో నెక్లెస్ రోడ్ నుండి సెక్రటేరియట్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన తిరంగ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి వడిబియ్యం

**దేవరకొండ, ఆగష్టు 14 (జనంసాక్షి)**

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలంపల్లి దీపిక ఆధ్వర్యంలో అమ్మవారికి వడిబియ్యం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపారు. 15 మంది మహిళలు ఒక గ్రూపుగా ఏర్పడి ప్రతినెల ఒక ఆలయంలో అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించే మహోత్తర సంకల్పం మొదలుపెట్టామని, అమ్మవారికి వడి బియ్యం సమర్పించడం అనేది ఒక సాంప్రదాయ ఆచారమని అన్నారు. ఈ కార్యక్రమం లో దీపిక, సంధ్యారాణి, సత్య శ్రీవాణి, ధనలక్ష్మి, గిరిజ, శ్రీలక్ష్మి, జ్యోతి, నాగమణి, శ్రీలత, పద్మ, రజిత, సంధ్య, శ్రీవిద్య, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజనుల సాంప్రదాయ వేడుక తీజ్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి) :** గిరిజనుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అయిన తీజ్ వేడుకలను మండల పరిధిలోని మంత్రియ తండాలో తీజ్ వేడుకలను గిరిజనులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి మొలకల బుట్టలు నెత్తిన పెట్టుకొని తీజ్ వేడుకలలో పాల్గొన్నారు. తీజ్ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి వారి బంధువులు భారీగా తరలి రావడంతో తండా జనసంద్రమైంది ఉదయం నుంచి రాత్రి వరకు తీజ్ వేడుకలు కొనసాగాయి. చిన్నారుల మొదలు వృద్ధుల వరకు గిరిజనులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. గిరిజన యువతులు తమ ఆచారం ప్రకారం మాజీ ప్రజా ప్రతినిధులకు మొలకలను అందజేసి తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. తీజ్ వేడుకల్లో యువతీ యువకులు డ్యాన్సులు చేశారు. గిరిజనుల వేషధారణతో చిన్నారులు యువతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తొమ్మిది రోజులు పాటు పూజలు చేసి వేయించిన మొలకల బుట్టలను ఆలయంలో ఉంచారు. అనంతరం పెళ్లి కానీ యువతులు, చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి బుట్టలను నెత్తిన పెట్టుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు. తమను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని గిరిజనులు పూజలు చేశారు. మొలకలున్న బుట్టలను ఎత్తుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ ప్రతీ రోజు ఉదయం సాయంత్రం వేళలో ఈ గోధుమలు అలికిన బుట్టలో నీళ్ళు పోస్తూ వాటిని పూజించారు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింభించేలా ర్యాలీలో బ్యాండు వాయిద్యాలు డీజేలను ఏర్పాటు చేశారు. అనంతరం మొలకల బుట్టలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదుగుల యాదగిరి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, అభిషేక్ నాయక్, రాజు నాయక్, రమావత్ వస్త్రం, జబ్బర్ లాల్, సీతారాం బావోజీ, బాలు నాయక్, పర్షా నాయక్, భాస్కర్, అజిత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల అప్రమత్తమైన ప్రభుత్వం

## మిర్యాలగూడలోని డ్రైనేజీల మరమ్మతులను చేపట్టిన కాంగ్రెస్ నాయకులు





**మిర్యాలగూడ, ఆగస్టు 14 (జనం సాక్షి)**
గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. గురువారం మిర్యాలగూడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో పర్యటించి వరదలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎంతటి భారీ వర్షాలు వచ్చినా గాని ఎలాంటి నష్టాలు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ముందస్తుగా గ్రామాలలో పర్యటించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని పలు డ్రైనేజీలలో మరమ్మతులు చేపట్టి వరద నీటిని పంపే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజల సైతం వర్షాలకు అప్రమత్తంగా ఉండడంతో పాటు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, కిరణ్, జానకి రామ్ రెడ్డి, గంధం రామకృష్ణ, అబ్దుల్లా, శ్రీను, తదితరులు ఉన్నారు.



# మాచారం నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

**పెన్ పహాడ్ ఆగస్టు 14 (జనం సాక్షి) :**
మండల పరిధిలోని మాచారం గ్రామంలో వన నర్సరీని ఎంపీడీవో ఏ. జానయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలకు ఏర్పాటుచేసిన బెడ్లను తిప్పేయాలని, పెద్దగా పెరిగిన మొక్కలను గ్రామంలో ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలని ఇక్కడ మొక్కలు సరిపోకపోతే పక్క గ్రామమైన దూపహడ్ గ్రామం నుండి తరలించి పంపిణీ చేయాలన్నారు. చిన్నగా ఉన్న మొక్కలకు నీటిని అందించి సంరక్షించాలని చనిపోయిన మొక్కల స్థానంలో నూతన మొక్కలు నాటాలని సూచించారు. గ్రామానికి ఇచ్చిన వన మహోత్సవ టార్గెట్ ను పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, వన సేవకులు, తదితరులు పాల్గొన్నారు...

# యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు ఘన స్వాగతం పలికిన మల్లి బాబు యాదవ్

## స్వాగత కార్యక్రమంలో, చిలకల వెంకట నరసయ్య, నాగ సీతారాములు,కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, కో కన్వీనర్ కిరణ్ కుమార్





**కామేపల్లి,ఆగష్టు14 జనంసాక్షి:**
యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని, యాదవులకు, జనాభాపరంగా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు సమస్యలపై పోరాడాలని యాదవులను ఉద్దేశించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకలమల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య,కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్రోగ్రాం కన్వీనర్ సి కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బీహార్ లోని పాట్నా నుండి చేపట్టిన యాదవ రెజిమెంట్ కలశ యాత్ర కు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున మేళతాళాలతో, యాదవ సాంప్రదాయ మైన గంగిరెద్దులాట, కోలాట నృత్యం, పొడ పత్రపు బేరి నాదాలతో, వందలాదిమందితో భారీ ఎత్తున ఊరేగింపు ర్యాలీతో గురువారం ఘనంగా స్వాగతం నిర్వహించారు. పండితాపురం నుండి ఇల్లందు మెయిన్ రోడ్ లోనే కొత్త లింగాల కోట మైసమ్మ గుడి వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం మహబూబాద్ జిల్లా సరిహద్దు డోర్నకల్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో మల్లి బాబు యాదవ్,కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ తో పాటు- కోలాటం లో పాల్గొని నృత్యం చేసి యాదవులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ. 1962లో జరిగిన భారత్ చైనా యుద్ధంలో యాదవ రెజిమెంట్ కు సంబంధించి 114 మంది యాదవ సైనికులు వీర మరణం చెందారని, అమరులైన వారి త్యాగాలను స్మరించి, గౌరవించకపోగా యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని, ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్న యాదవ కులాన్ని బిసి డి నుండి బిసి ఎ గా మార్చాలని,బీసీ కులాల్లో అత్యధికంగా ఉన్న యాదవులకు చట్టసభలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలకల వెంకట నరసయ్య,టిపిసిసి కార్యదర్శి, నాగ సీతారాములు యాదవ్, జక్కుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పోలేబోయిన శ్రీహరి రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యత తో మన డిమాండ్ లు సాధించుకోవచ్చని,ఉత్తర భారత దేశంలో ఇతర బీసీ కులాలను కలుపుకొని యాదవులు రాజ్యాధికారాన్ని శాసిస్తున్నారని, అగ్రకులాల రాజకీయ చదరంగంలో, పావులుగా మారవద్దని, బీసీలలో అధిక సంఖ్య బలం ఉన్న మనమే శాసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్ విజన్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్, నక్క మహేష్ యాదవ్,జోన బోయిన పాపయ్య, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్, అంగడాల నరసింహా రావు, కాకన బోయిన నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, కనక బండి విజయలక్ష్మి,మేకల నాగేశ్వరరావు,రాయల వీరన్న,అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, దేగల ఉపేందర్, తెల బోయిన రమణ,సత్తి వీరబాబు,జక్కుల బ్రహ్మయ్య, మేకల అశోక్ గడ్డం శ్రీను,మేకల మల్లికార్జున రావు, బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు,కానబోయిన బిక్షం,చిన్నబోయిన వీరబాబు,సత్తి చిట్టిబాబు, పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య,మేకల లక్ష్మీనారాయణ,బండి ఎల్లయ్య చల్ల మల్లయ్య, సోమనబోయిన మల్లికార్జునరావు,చింతల వెంకయ్య,అరవ లాల్ కృష్ణ, తదితర యాదవులు,ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ బోనాల పండుగకి

# 600 ఏళ్ల చరిత్ర

**తుంగతుర్తి ఆగస్టు 14 (జనంసాక్షి)**
తెలంగాణ బోనాల పండుగ 600 ఏళ్ల చరిత్ర కలిగిన ఒక ప్రముఖ సాంస్కృతిక ఉత్సవం. ఈ పండుగలో మహిళలు అమ్మవారికి బోనం (ఆహారం) సమర్పిస్తారు. ఈ మేరకు తిరుమలగిరి మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో తల్లికి కుల మతాలకు అతీతంగా బోనాల పండుగను సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆషాడ మాసంలో జరిగే ఈ వేడుకలు గంటలు ఊరేగింపులు, నృత్యాలు, భవిష్యవాణి రంగం వంటి అంశాలను గ్రామంలో నిర్వహించారు. అయితే బోనాల పండుగ 600 సంవత్సరాల పైగా చరిత్రను కలిగి ఉంది. పల్లవుల పాలన కాలం నుండి ఈ పండుగకు మూలాలు ఉన్నాయని చరిత్రకారులు చెబుతున్నారు తరువాత, కాకతీయ రాజులు, శ్రీకృష్ణదేవరాయలు, కుతుబ్ షాహీలు కూడా ఈ పండుగను వైభవంగా జరుపుకున్నారు ఈ కుతుబ్షాహీలు ఈ పండుగను నెల రోజులపాటు జరుపుకునేవారు, అయితే హైదరాబాద్ బోనాల పండుగ 1869 తర్వాత నుండి ప్రస్తుత రూపంలో విస్తృతంగా జరుపుకోవడం ప్రారంభమైంది గుండెపూరి గ్రామ ఆడపడుచులు అందరూ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు నెత్తిపై పెట్టుకుని డప్పు వాయిద్యాలతో కోలాటాలతో గుడికి చేరుకొని ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి రాష్ట్రం దేశం సుభక్షితంగా ఉండాలని కోరుకున్నారు.

# మండల వ్యాప్తంగా దంచికొడుతున్న వాన

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల పిలుపు


ఆత్మకూర్ యెస్ నెమ్మికల్ దండు మైసమ్మ గుడి దగ్గర వరద ప్రావాహం

**ఆత్మకూరు ఎస్ (జనంసాక్షి)** మండలం లోని వివిధ గ్రామాల్లో బుదవారం రాత్రి కురిసినా వర్షానికి చెరువులలో భారీగా వరద నీరు చేరి అలుగులు పోశాయి. గురువారం తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీవో హసిం వరద ప్రాంతాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. భారీ వర్షాల వల్ల రహదారులపై నీరు చేరడంతో వాహన దారులు నెమ్మదిగా వెళ్ళాలని సూచించారు. నెమ్మికల్ చౌడ చెరువు అలుగు పోయడం తో దండు మైసమ్మ ఆలయ వద్ద సూర్యాపేట, దంతాలపల్లి ప్రధాన రహదారి పై వరద నీరు ప్రవహించడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది దీనికి తోడు రహదారి మధ్యలో పెద్ద గుంత పడడంతో, గ్రామపంచాయతీ ట్రాక్టర్ ని రహదారి మధ్యలో ఉంచి వాహనాలకు ఇబ్బంది లేకుండా పోలీస్ వారు రెండు వైపుల నుంచి పంపించి వేశారు. ఏపూర్ సుబ్బ సముద్రం అలుగు పోయడంతో ఏటి నీటీప్రవహాన్ని మండల అధికారులు పరిశీలించారు. మరో రెండు రోజులు వర్షాలు ఉండడంతో ప్రజలంత తగు జాగ్రత్తలు పటించాలని సూచించారు.

## పొట్లపహాడ్ రోడ్ డ్యామ్ వద్ద వాహనదారులు రాకపోకల యందు జాగ్రత్తలు తీసుకోవాలి



**పెన్ పహాడ్, ఆగస్టు 14 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అనంతారం, పొట్లపహాడ్ గ్రామాల మధ్యలో ప్రధాన రహదారిపై ఉన్న రోడ్ డ్యామ్ భారీ వర్షాలకు ఉధ్ధృతంగా ప్రవహిస్తున్నందున రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారులు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో ఏ. జానయ్య కోరారు. గురువారం రోడ్ డ్యామ్ వద్ద వరద ఉధృతిని పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించి మాట్లాడారు. భారీ వరదల కారణంగా ప్రవహిస్తున్న ఈ రోడ్ డ్యామ్ దాటడంలో ఇబ్బందులు పడకుండా వరద ఉధృతి తగ్గేవరకు ఈ రహదారిపై రాకపోకలు నిలిపివేయాలని తెలిపారు. అదేవిధంగా మూసీ నది వరద ఉధృతి పెరిగినందున గేట్లు ఎత్తడం జరిగిందని మూసి సమీప గ్రామాలైన నాగులపహాడ్, నారాయణ గూడెం, అనాజిపురం, దోస పహాడ్ గ్రామాలకు చెందిన జాలర్లు, పశువుల కాపరులు మూసి వరద ఉధృతి తగ్గేవరకు అటువైపు వెళ్ళకూడదని హెచ్చరికలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా అన్ని గ్రామాల్లో చెరువులు కుంటలు నిండి అడుగులు పోస్తున్నాయని వీటిని దాటేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలు తగ్గే వరకు విద్యుత్తు స్తంభాలను, ఇండ్లలో దుస్తులు ఆరేసే దండెంవైర్లను తాకవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## నేడు జిల్లా గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన




సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయం లో గల పాత గ్రంథాలయ స్థలంలో నూతనంగా జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు ఒక కోటి 50 లక్షల వ్యయంతో సుమారు 700 గజాల స్థలంలో కమ్యూనిటీ హాల్, కార్యాలయం, గ్రంథాల పుస్తక స్టోరేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, పాఠకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఏసీఈ డయాసిస్ మీడియా కమ్యూనికేషన్ మెంబర్ గా బిషప్ డా.దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఆంగ్లకన్ క్లర్జ్ ఎపిస్కోపల్ ఆఫ్ డయాసిస్ మీడియా కమ్యూనికేషన్ మెంబర్ గా బిషప్ డా.దుర్గం ప్రభాకర్ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు పట్టణ కేంద్రం అబైడింగ్ హెూప్ చర్చ్ నందు డిప్యూటీ మోడరేటర్ బిషప్ డా యం.టైటస్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 4వ హౌస్ ఆఫ్ బిషప్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుండి 70 మంది బిషప్స్ పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా మోస్ట్ రెవరెండ్ డాక్టర్ సిహెచ్. విజయ్ మోహన్ రావు ప్రిమెట్ ఆర్చ్ బిషప్ ఏసిఇ డయాసిస్ హైదరాబాద్, బిషప్ సిహెచ్.ప్రవీణ్ ఏసిఇ డయాసిస్ డైరెక్టర్ పాల్గొని,వరల్డ్ వైడ్ ఆంగ్లకన్ చర్చేస్ మీడియా, కమ్యూనికేషన్ మెంబర్ గా బిషప్ డా.దుర్గం ప్రభాకర్ ను నియమిస్తూ ప్రకటన చేశారు. అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో




బాధ్యతలు అప్పగించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ డా.దాస్ ఎల్లం నిజామాబాద్,బిషప్ డా.జాన్ కాంతారావు ఖమ్మం, బిషప్ డా.ముల్లంగి జాకబ్ రాజు సూర్యాపేట, ఆర్చ్ బిషప్ దయానంద్ హైదరాబాద్, ఆర్చ్ బిషప్ సమర్పణ కుమార్, రెవ.ఏర్పుల క్రిస్టోఫర్, రెవ.యం.రూబెన్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ఆర్చి పనులు ప్రారంభం

**చౌటుప్పల్ ఆగస్ట్ 14 (జనంసాక్షి)** పట్టణ కేంద్రానికి చెందిన కీర్తిశేషులు గోపగోని సుజాత జ్ఞాపకార్థంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయ ఆర్చి పనులను గురువారం ఆర్చ్ స్లాబ్ పనులను గోపగోని లక్ష్మణ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షుడు సందగళ్ళ సతీష్ గౌడ్, తూర్పునూరి రవి గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో దేవాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భక్తులు దేవాలయాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, అనమోని గోవిందరాజు, దండా అరుణ్ కుమార్, బత్తుల విప్లవ గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, కాసుల వెంకటేశం గౌడ్, జిట్టగొని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**దేవరకొండ, ఆగష్టు 14 (జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలోని 1వ వార్డుకు చెందిన నక్క వెంకటేష్ యాదవ్ కుమారుడు నక్క అఖిలేష్ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పర్వత రావు చెరువు రోడ్డు వ్యవసాయ క్షేత్రం వద్ద నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ పాల్గొని వారి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్న వయస్సులో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ కౌన్సిలర్ సైదులు, తౌఫిక్,సి ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడలో ఘనంగా పెద్దమ్మ బోనాలు



**మర్రిగూడ, ఆగస్టు 14 (జనం సాక్షి)** మర్రిగూడ మండలం లోని శివన్నగూడ గ్రామంలో పెద్దమ్మ అమ్మవారికి బోనాలు గురువారం గ్రామ ప్రజల భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ వేషధారణలో, తలపై అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా పెద్దమ్మ గుడి చేరారు. డప్పు, కట్టెల తాళం మృదంగాల నాదం, జానపద గీతాల మధ్య భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం పెద్దలు, యువతులు, చిన్నారులు అందరూ ఉత్సవ వాతావరణంలో మునిగిపోయారు. సాయంత్రం హరతులతో కార్యక్రమం ముగిసింది. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్

**చండూరు, ఆగష్టు 14 ( జనం సాక్షి ) :** చండూరు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మున్సిపల్ కమిషనర్ మల్లేశం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాన రహదారుల పై మురికి నీరు నిలవడం, డ్రైనేజీలో చెత్త పేరుకపోయి దుర్వాసన వెదజల్లడం, దోమల వల్ల డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలతొ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వీధులలో ముళ్లపొదలు పెరగడం, కుక్కల బెడద, వాటర్ ట్యాంక్ శుభ్రం చేయకపోవడం వలన కలుషిత నీరు తాగి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, వీధిలైట్లు వెలగకపోవడం దానిని అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం, పలు వీధుల్లో మంచినీటి సరఫరా రాక ప్రజలు ఇబ్బంది పడడం, వంటి తదితర ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని




పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్, జిల్లా నాయకులు సముద్రాల వెంకటేశం, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సామ వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, చేనగోని శేఖర్, పల్లగొని చంద్రమౌళి, పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్, దొటి కిరణ్ పార్టీ కార్యదర్శులు వీరమల్ల రామ్ శెట్టి, మర్రి నరేష్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, చిట్టిపోల వెంకటేశం, బోయపల్లి కిరణ్, పున్న అరుణోదయ, దోటి నరేష్, నకిరికంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంను ఢీకొట్టిన కారు

## ఐదుగురికి తీవ్ర గాయాలు




**కామేపల్లి,ఆగస్టు 14 జనంసాక్షి:** కామేపల్లి మండలంలోని పండితాపురం గ్రామం వద్ద ఖమ్మం - ఇల్లందు ప్రధాన రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి ఎస్సై సాయి కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బల్లేపల్లి ప్రాంతానికి చెందిన ఐదుగురు ముచ్చర్ల గ్రామంలోని వివాహ కార్యక్రమానికి వెళ్లి వస్తున్న టీఎస్ 04 ఎఫ్ 0 1 02 కారు లో బయలుదేరి వస్తుండగా పండితాపురం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఇల్లందు నుండి ఖమ్మం వెళ్తున్న టీఎస్ టీబి 8390 నెంబర్ గల డీసీఎం వాహనం ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి.దీంతో కారు లో ఉన్న టీచర్లు బానోత్ చిట్టిబాబు,ఇస్లావత్ కవిత కుమారి,వారితో పాటు భూక్యా విజయ,ధారావత్ విజయ, బానోత్ సుశీల తీవ్రంగా గాయపడ్డారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై ధ్వంసమైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. డీసీఎం డ్రైవర్ భూక్యా హరి ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ విలేకరులకు తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తి చాటుకోవాలి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశ రథ

**భువనగిరి, ఆగష్టు 14(జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్య లో హర్ ఘర్ తిరంగ యాత్ర లో భాగంగా భువనగిరి పట్టణం కన్వీనర్ కట్కామోజు కిరణ్ అధ్యక్షతన స్థానిక జ్యోతిరావు పూలే (జగదేపూర్) చౌరస్తా వద్ద జాతీయ జెండాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ జీ పిలుపుమేరకు రేపు మన స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరుతున్నాం దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు జేనపెల్లి శ్యాంసుందర్ రెడ్డి, హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ పట్టణ కో- కన్వీనర్ కానుకుంట్ల రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, బిజెపి నాయకులు నీలం రమేష్, మరియాల వేణుమాధవ్, యట వెంకటేష్, కొల్లూజు సతీష్, మంగు నరసింహారావు,



ఎదగాని సంతోష్, నాకు వినోద్, నాగరాజు, తిరుమలేష్, నగేష్, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో విగ్రహాన్ని పరిశీలించిన గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం గౌడ్

**గుర్రంపోడు: ఆగస్టు 14 (జనంసాక్షి)** నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల సైదుల్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు అయితగోని వెంకటేశం గౌడ్ ప్రధాన కార్యదర్శి రావుల సైదులు గౌడ్ పరిశీలించారు, వారు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, గుర్రంపూడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషదగిన విషయమని, మండల గౌడ సంఘం నాయకులు గౌడ సంఘం గ్రామస్తులు సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గౌడ సంఘం కులస్తుల సహకారంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం



సంతోషమని వారు తెలిపారు.ఈ నెల 18న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉండగా ఏర్పాట్లు దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. అయితగోని వెంకటేశం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గౌడ సంఘం నాయకులు ముందుకొచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆయన అన్నారు.గౌడ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడవాలన్నదే తమ అభిమతని ఆయన అన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాల పండుగ

## ఉమ్మడి నాగులపాటి అన్నారం గ్రామంలో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి, బోనాలతో ముత్యాలమ్మ కు మొక్కు తీర్చుకుంటానికి వెలుతున్న భక్తులు



**పెన్ పహాడ్, ఆగస్టు14 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఉమ్మడి నాగులపాటి అన్నారం, అన్నారం బ్రిడ్జి, గ్రామాలలో గురువారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు బోనాలతో ఊరేగింపు ద్వారా వెళ్లి గ్రామ దేవతల వద్ద పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఆయా గ్రామాల ప్రజలు గ్రామ దేవతలను కొలుస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. ముత్యాలమ్మ. బొడ్రాయి చుట్టూ ప్రభ బండ్లతో ప్రదక్షణం చేశారు. ఉమ్మడి నాగులపాటి అన్నారం, అన్నారం బ్రిడ్జి, గ్రామాలలో సొంత ఖర్చులతో బోనాల పండుగ కనకదుర్గమ్మ పండగ నిర్వహించిన దాత తండు ఎల్లయ్య ను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...






‘గంజి నీళ్లు తెలుసు.. బెంజి కారు తెలుసు..’ ఇదేదో చిరంజీవి డైలాగ్‌లా ఉందనకుంటున్నారా..? ఎస్.. చిరు నోటి నుంచి జాలువారిన ఈ మాటలను నిజం చేసి చూపిన మరో మెగాస్టార్ మన మధ్య ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ‘రియల్’గానే ఆయనకు గంజి నీళ్ల చప్పదనం తెలుసు, బెంజి కారులో తిరుగాడిన హుందాతనమూ తెలుసు. జీరో నుంచి హీరో స్థాయికి ఎగబాకిన ఆయన ప్రస్థానంలో ఒక్కో మజిలీ ఒక్కో పాఠం. ఒక్కో వసంతం తన జీవిత చరిత్రలో ఒక్కో పుట. ఈ అసామాన్యుడి గాథ నేటి తరానికి ఓ ఆదర్శ కథ..! తన ప్రయాణంలో ఎదురైన ఆటంకాలను రెడ్ సిగ్నల్‌గా భావించి.. మళ్లీ గ్రీన్ సిగ్నల్‌వైపు పయనించిన ఆయన.. రియల్ ఎస్టేట్ రంగంలో లెజెండ్. ఆయనే శ్రీ బాలాజీ ఎస్టేట్స్ **అధినేత వత్సవాయి రవి..!**




# పుడమి పుత్రుడు

## ఇంతింతై వటుడింతై... ఆకాశమంత ఎత్తుకు..




- ఆయనకు గంజి నీళ్ల రుచి తెలుసు.. బెంజి కారు సోయగమూ తెలుసు
- ఒక సామాన్యుడి అసామాన్య గాధకు ఆ పేరే నిర్వచనం
- 75 వెంచర్లు, 10వేల పైచిలుకు ప్లాట్లు అమ్మిన ధీరోదాత్తుడు
- నేడు కొత్త పంథాలో సరికొత్త హంగులతో విల్లాల నిర్మాణానికి శ్రీకారం
- రియల్ ఎస్టేట్ రంగంలో నిత్యం వెలుగొందుతున్న “రవి కిరణం





ఒక ప్లాటు విక్రయించి ఎనిమిది వందల కమీషన్ తీసుకున్న స్థితి నుంచి నేడు వందలాది మందికి కమీషన్ అందిస్తున్న స్థాయికి ఎదిగిన ఘనమైన చరిత్ర రవిది. ఖమ్మం నగరానికి చేరువలోనే ఉన్న కొండ వనమాల గ్రామంలో ఓ నిరుపేద కుటుంబంలో పురుడుపోసుకున్నారు. విద్యాభ్యాసం అనంతరం ఆయన జీవన గమనం ఓ ప్రశ్నార్థకమే. అలాంటి సంధి దశలో అనూహ్య రీతిలో రియల్ ఎస్టేట్ గొడుగు కిందికి ఆయన చేరారు. 2008లో ప్రారంభించిన ఆ ప్రస్థానం ఎనిమిది వందల తొలి కమిషన్‌తో ప్రారంభమైంది. నాటి ఆ కమీషనే ఆయనకు ఈ రంగంలో నిలదొక్కుకోగలనన్న స్ఫూర్తిని అందించింది. ఒక్కో ప్లాటు అమ్ముతూ వచ్చే కమీషన్‌తో రవి సంతృప్తి చెందలేదు. తర్వాత రోజుల్లో తన భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి నిలిపారు. ‘కృషితో నాస్తి దుర్భిక్షం’ అనే సూక్తిని నరనరాల్లో జీర్ణించుకున్న ఆయన ఈ రియల్ ఎస్టేట్ రంగంలో ఏదో సాధించాలన్న తపనకు పునాది వేసింది. ఆ కృతనిశ్చయమే నేడు ఖమ్మం జిల్లాలో రియల్ ఎస్టేట్ దిగ్గజాల్లో ఆయనను తొలి స్థానంలో నిలిపింది. ఒక్కో ప్లాటు అమ్ముతూ కమిషన్ పుచ్చుకున్న ఆ చేతులే నేడు వందల మంది యువతీ యువకులకు కమిషన్ ఇస్తూ వారికి లక్ష్యాలను నిర్దేశిస్తున్నాయి.




### విల్లాల రూపశిల్పి.. వెరివెరీ అడ్వాన్స్డ్

‘కాలానికి అనుగుణంగా అప్డేట్ అవ్వకపోతే కాలగర్భంలో కలిసిపోతాం’ అనే సిద్ధాంతాన్ని నమ్మిన రవి తొలుత ప్లాంటేషన్ ప్లాట్లు, తర్వాత ఓపెన్ ప్లాట్స్ విక్రయించి సక్సెస్‌ని చవిచూశారు. నేటి అవసరాలకు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నేడు విల్లాల నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి మణిహారంగా ఓ కొత్త ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్, బెంగళూర్ వంటి మహా నగరాల్లో ఎన్నో ప్రతిష్టాత్మక విల్లా ప్రాజెక్ట్స్ పూర్తి చేసిన ప్రముఖ సంస్థ గ్రాండ్యుర్‌తో కలిసి శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ సంయుక్త గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దింది. “లోహిత పారడైస్ సిటీ” అనే పేర విల్లా హౌసెస్ ప్రాజెక్ట్‌ను వైభవంగా చేపట్టారు. 15.3 ఎకరాల్లో 185 విల్లాస్‌ను ఖమ్మం జిల్లా ప్రజల ముందుకు తెచ్చారు. గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఖమ్మానికి వెరీ అడ్వాన్స్డ్ టెక్నాలజీతో సామాన్యుల బడ్జెట్‌కు తగిన విధంగా విల్లా ప్రాజెక్టుని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ రూపొందించింది. 60, 40, 30 అడుగుల సిమెంట్ రోడ్డు, ప్రతి ఇంటికి రెండు కార్ల పార్కింగ్ సదుపాయం, ఇంటిపైన వాటర్ ట్యాంక్ లేకుండా 2 లక్షల లీటర్ల కెపాసిటితో వాటర్ ట్యాంక్‌తో ఒకేచోట నుండి అన్ని విల్లాలకు నీటి పంపిణీ, సెప్టిక్ ట్యాంకు లేకుండా బిగ్ ఎస్టీపీ ప్లాంట్, మురుగు నీటిని రీ సైకిల్ చేసి పార్క్‌లోని ప్లాంట్స్‌కు నీరందించే సదుపాయం వంటివి ఇందులో హైలైట్స్. ఐదంతస్తుల క్లబ్ హౌస్ నిర్మాణం, అందులో మినీ థియేటర్, మినీ పంక్షన్ హాల్, యోగాతో పాటు జిమ్ సదుపాయం, ఇండోర్ ఆడిటోరియం, గెస్ట్స్ రూమ్స్ ఇలా ఎన్నో అబ్బురపరిచే సదుపాయాలు అందుబాటులో ఉంచారు. గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా సీనియర్ సిటిజెన్స్ కోసం రచ్చబండ తరహా ఆహ్లాదకరమైన ఏర్పాట్లు కనువిందు చేస్తాయి. పిల్లల కోసం టెన్నిస్, షటిల్ కోర్ట్ సదుపాయం, ప్రతి ఇంటికి వాటర్ సాఫ్ట్‌నర్ ద్వారా నీటి సరఫరా, వెంచర్ చుట్టూ 8 అడుగుల ప్రహరీ గోడ, దానికి సోలార్ పెన్సింగ్ ఏర్పాటు వంటివి ప్రత్యేక ఆకర్షణ. ఒకటే ఎంట్రన్స్ గేట్, అదికూడా స్మార్ట్ సెక్యూరిటీతో కనిపిస్తాయి. ఇలాంటి మరెన్నో సౌకర్యాలతో గ్రాండ్యుర్, శ్రీ బాలాజీ ఎస్టేట్స్ సంయుక్తాధ్వర్యంలో విల్లా హౌసెస్ ప్రాజెక్ట్స్‌ను చేపట్టాయి. కాలానికనుగుణంగా ప్రజల ఆశలూ, ఆకాంక్షలను నెరవేరుస్తున్న వాత్సవాయి ఇలా రియల్ టైగర్‌గా సాగిపోతున్నారు.

కూరాకుల గోపి (ఉమ్మడి ఖమ్మ జిల్లా ప్రతినిధి, జనంసాక్షి)

### చెక్కుచెదరని ‘రియల్’ సామ్రాజ్యం

ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో ఆయన ఒక చెక్కు చెదరని రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాన్నే నిర్మించారంటే ఆయన కార్యాచరణ, కార్యదీక్ష ఎలాంటివో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికి 75 వెంచర్లు వేసి పది వేలకు పైచిలుకు ప్లాట్లను విక్రయించిన ఘనతను ఆయన సొంతం చేసుకున్నారు. ఎంతోమంది కొనుగోలుదారుల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రఖ్యాతిని కూడా వత్సవాయి రవి తన ఖాతాలో వేసుకున్నారు. రియల్ ఎస్టేట్ దిగ్గజంలా ఆయన ఖమ్మం జిల్లా చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎన్నో ఆటుపోట్లు, ఎదురుదెబ్బలు తినాల్సి వచ్చినా ఏ క్షణంలోనూ వెనుతిరగలేదు. కార్యాచరణ ఆపలేదు. ఆయన అడుగులు వెనకడుగు వేయలేదు. దశాబ్దంన్నర కాలంగా ఈ రంగంలో పోటీని ఎదుర్కొంటూ తిరుగులేని ఆధిపత్యాన్ని కనబరుస్తూనే ఉన్నారు. కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ముందుకు దూసుకెళ్తున్నారు వత్సవాయి రవి. మరో దశాబ్ద కాలానికి సరిపడా ఆయన వద్ద బిజినెస్ ప్రణాళికలున్నాయంటే అది ఆయన కార్యదీక్షతకు నిదర్శనం. ఎంత ఎదిగినా ఎక్కిన ప్రతి మెట్టునూ గుర్తుంచుకోవాలన్నదే ఆయన మూల సిద్ధాంతం. తొలి కమీషన్ డబ్బులతో కొన్న మోటార్ సైకిల్ నెంబర్‌ను ఇప్పటికీ తన కారుకు కొనసాగిస్తుండటం రవి అంకితభావానికి దర్పణం.